GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 214 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 25-01-2025 | పేజీలు : 3

## కామన్ సెన్స్ ఉందా?

**- కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి సీరియస్**



**టీ మీడియా, జనవరి 23, కరీంనగర్ :**లో మంత్రుల పర్యటన సందర్భంగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ పమేలా సత్పతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులను నాలుగైదు సార్లు పలువురు తోసుకుంటూ వెళ్లడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. "కామన్ సెన్స్ ఉందా? వాటీజ్ దిస్ నాన్సెస్" అంటూ కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్పీ ఎక్కడ అంటూ కలెక్టర్‌ను ప్రశ్నించారు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఇద్దరు రాష్ట్రమంత్రులు పర్యటన సందర్భంగా ఏం ఏర్పాట్లు చేశారని సీరియస్ అయ్యారు. కుమ్మరి వాడ పాఠశాలలో డిజిటల్ తరగతుల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ సంఘటన జరిగింది. ఈ క్రమంలో మేమంటే రోజు ఏదో సర్దుకుంటామని, నలుగురు మంత్రులు ఉన్నప్పుడు కూడా అలాంటి పరిస్థితియేనా అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## కీలకమైన
# దళిత ఓటర్లు



## త్రిముఖ పోరులో మొగ్గు ఎవరివైపు?

### చీలిపోయే అవకాశం..?

**టీ మీడియా, జనవరి 24, ఢిల్లీ బ్యూరో :**
దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు మూడు పార్టీలు పోటీపడి మరీ హామీలు ఇస్తున్నాయి. ఎన్నికల్లో కీలకంగా మారే దళిత ఓటర్లుపై మూడు పార్టీలు దృష్టి సారించాయి. అయితే, ఈ ఎన్నికల్లో దళితుల ఓట్లు 3 పార్టీల మధ్య చీలే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ఆప్ సర్కార్‌పై అసంతృప్తి**

అసెంబ్లీ ఎన్నికల్లో 12 ఎస్సీ రిజర్వుడ్ సీట్లు, మెజారిటీ దళిత ఓట్లు ఉన్న 30 నియోజకవర్గాలు గెలుపులో కీలకంగా మారుతున్నాయి. దిల్లీలో వరుసగా మూడోసారి అధికారాన్ని చేపట్టాలని చూస్తున్న ఆప్ అధినేత కేజ్రీవాల్ గత ఎన్నికల్లో దళితుల మద్దతు పొందారు. అయితే వారి జీవితాల్లో పెద్దగా మార్పు లేకపోవడం వల్ల అప్? సర్కార్?పై అసంతృప్తిగా వ్యక్తం చేస్తున్నట్లు నిపుణులు అంటున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆప్?కు దళితుల మద్దతు తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుడు, సబాల్టర్న్ మీడియా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కుశ్ అంబేడ్కర్?వాదీ పేర్కొన్నారు.ఇక బీజేపీ 2015, 2020 జరిగిన దిల్లీ శాసనసభ ఎన్నికల్లో 12 ఎస్?సీ రిజర్వుడ్ నియోజకవర్గాలలో కనీసం ఖాతా తెరవలేకపోయింది. అంతకుముందు జరిగిన ఎన్నికల్లోనూ 2–3 సీట్లతోనే సరిపెట్టుకుంది. దీంతో ఈసారైనా గెలవాలని ప్రణాళిలను సిద్ధం చేస్తోంది. దళితులను ఆకర్షించేందుకు అనేక వ్యూహాలను రచిస్తోంది. వారి కోసం హామీలను ప్రకటిస్తోంది. వాటిని ఓటర్లలోకి తీసుకెళ్లేందుకు దళిత మెజారిటీ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత కొన్ని నెలలుగా దళితుల ఓట్లను ఆకర్షించేందుకు బీజేపీ ఎస్సీ మోర్చా అక్కడ ముమ్మరంగా పనిచేస్తోంది.

**కాంగ్రెస్ ఆలస్యం**

మరోవైపు ఎస్?సీ నియోజకవర్గాలు తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్ లెక్కలు వేస్తోంది. కానీ దళిత ఓటర్లను ఆకర్షించడంలో కాంగ్రెస్ ఆలస్యం చేస్తోందని గతేడాది ఆప్? నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్?లో చేరిన మాజీ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందస్తుగా ప్రచారం ప్రారంభించి ఉంటే మరింత మద్దతు పొందేవాళ్లమని అన్నారు.

**ప్రజాదరణ తగ్గినా ఆప్‌కే మద్దతు**

నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ దళిత్ అండ్ ఆదివాసీ ఆర్గనైజేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం– ఆప్‌కు ప్రజాదరణ తగ్గినప్పటికీ దళిత ఓటర్లు మద్దతు ఎక్కువగానే ఉందని చెప్పింది. సర్వేలో పాల్గొన్న వారిలో 44 శాతం మంది ఆప్‌కు, బీజేపీకి 32 శాతం, కాంగ్రెస్ 21 శాతం మంది ఓట్లు వేస్తారని చెప్పినట్లు పేర్కొంది. ఈ సర్వేను జనవరి 1– 15 మధ్య నిర్వహించినట్లు తెలిపింది.

## '2019లోనే సమస్యలొచ్చాయి

### నిర్లక్ష్యం వల్లే మేడిగడ్డ ఆనకట్టకు ప్రమాదం

- **నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రతినిధులు**

**టీ మీడియా, జనవరి 24, హైదరాబాద్ బ్యూరో:**



మేడిగడ్డ ఆనకట్టలో నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తర్వాత 2019లోనే సమస్యలు వచ్చాయని, వాటిని అప్పుడే పరిష్కరించి ఉంటే ఇంత దాకా వచ్చేది కాదని నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రతినిధులు తెలిపారు. డిజైన్ల, డ్రాయింగ్స్ సమయంలో అంచనా వేసిన ప్రవాహవేగం కంటే ఎక్కువగా ఉండడం వల్లే ఆనకట్ట దిగువ భాగాన సీసీబ్లాకులు, అప్రాన్ దెబ్బతిన్నాయని, సమస్యలు అలాగే కొనసాగుతూ వచ్చి ఆ ప్రభావం ఏడో బ్లాక్?పై పడి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

మిగతా 3లో..





## సీఐడీ చేతికి
## కిడ్నీ రాకెట్ కేసు

**ఆసుపత్రి ఛైర్మన్ సహా ఇద్దరి అరెస్ట్**

**టీ మీడియా, జనవరి 24, హైదరాబాద్ :**
హైదరాబాద్‌లో సంచలనం రేపుతున్న అలకనంద ఆసుపత్రి అక్రమ కిడ్నీ మార్పిడి కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలకనంద ఆస్పత్రి ఛైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి అరెస్టు చేసి జడ్జి ఎదుట హాజరుపరిచారు. ఇప్పటికే సుమంత్, గోపి సహా మొత్తం 8 మంది పోలీసులు అదుపులో ఉన్నారు. ఈ రాకెట్ వెనకున్న వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలిస్తున్నారు.సీఐడీకి చేతికి అలకనంద కిడ్నీ రాకెట్ కేసు : రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించింది. సీఐడీకి అప్పగిస్తూ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.గతంలోనూ కిడ్నీ మార్పిడీ శస్త్ర చికిత్సలు : కిడ్నీ రాకెట్ కేసులో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి ద్వారా కొందరి పేర్లు, ఫోన్ నెంబర్లు సేకరించారు. దీని ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడీ శస్త్ర చికిత్సలు ఆరు నెలలుగా జరిగుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఒక్కో శస్త్రచికిత్సకు రూ.50 లక్షలు వసూలు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ



**టీ మీడియా, జనవరి 24,న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు పర్యటన ముగించి నేరుగా న్యూఢిల్లీకి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం హస్తినలోని ఆర్థిక శాఖ కార్యాలయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. సుమారు 45 నిమిషాలపాటు ఈ భేటీ కొనసాగింది. ఏపీ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో సీఎం చంద్రబాబు చర్చించారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సమయంలో రాష్ట్రం తరఫున పలు విన్నపములను మంత్రి ముందుంచారు. కేంద్రం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి రూ. 11,500 కోట్ల ప్యాకేజీని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆర్థికశాఖ మంత్రికి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపినట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి మరికొన్ని నిధులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా విడుదల చేయాలని విన్నవించినట్లు సమాచారం. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషీలనూ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మర్యాదపూర్వకంగా సమావేశం కానున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రులతో భేటీలు ముగించుకున్న అనంతరం సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతికి రానున్నారు.

## అమీన్‌పూర్‌పై హైడ్రా కన్ను

**- ఆక్రమణదారుల్లో మొదలైన గుబులు**



**టీ మీడియా, జనవరి 23,హైదరాబాద్ :** అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది. పురపాలకసంఘం పరిధిలోని ఆయా కాలనీల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తున్న క్రమంలో సమగ్ర సర్వే చేపట్టాలని కమిషనర్ రంగనాథ్ నిర్ణయించారు. తమ కాలనీలోని పార్కులు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను గోల్డెన్ కీ వెంచర్స్ సంస్థ ఆక్రమించుకుంటుందని వెంకటరమణ కాలనీ వాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.సర్వేపారదర్శకంగా జరిగేందుకు సహకరించాలి : ప్రజల ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా అధికారులు వెంకటరమణ కాలనీలోని సర్వే నెం. 152, 153లోని పార్కులు, రహదారులను గోల్డెన్?కీ వెంచర్స్ కబ్జా చేసినట్లు నిర్ధారించారు. ఈ విషయంపై మరింత లోతుగా సర్వే చేయాలని కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. వెంకటరమణకాలనీతోపాటు సమీప కాలనీల నుంచి కూడా హైడ్రాకు ఫిర్యాదులు వస్తుండటంతో సర్వే ఆఫ్ ఇండియా, ఏడీ సర్వే సంయుక్తంగా జాయింట్ సర్వే చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.గోల్డెన్ కీ వెంచర్స్?తో పాటు పలువురు ఆక్రమణదారులు కాలనీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని, సర్వే పారదర్శకంగా జరిగేలా కాలనీ వాసులు సహకరించాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీ వాసులు కూడా ఏమైనా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని రంగనాథ్ సూచించారు. మరోవైపు హైడ్రా దూకుడుతో ఆక్రమణదారులు ఆందోళన చెందుతున్నారు.**దూకుడు పెంచిన హైడ్రా :** హైడ్రా ఇటీవల కాలంలో దూకుడు పెంచింది. హైదరాబాద్? నగరంలోని ప్రభుత్వ స్థలాలు, నీటివనరుల పరిరక్షణకు ఏర్పాటైన హైడ్రా ఇప్పటికే పలు ఆక్రమణలను గుర్తించి నేలమట్టం చేసింది. ఆక్రమణదారుల వెన్నులో వణుకు పుట్టించేలా చేసింది. మరోవైపు ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులను కూడా స్వీకరిస్తోంది. ఆక్రమణలపై హైడ్రాకు కూడా పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. వాటిపై హైడ్రా చర్యలను తీసుకుంటూ మరోవైపు కాలానుగుణంగా సరికొత్త కార్యాచరణను కూడా సిద్ధం చేస్తుంది. మరోవైపు ప్రకృతి విపత్తుల సమయంలో కూడా తనవంతు పాత్ర పోషిస్తుంది. కమిషనర్ రంగనాథ్ కూడా కొన్నిసార్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టి అధికారులకు కీలక ఆదేశాలు జారీచేస్తున్నారు.

## ట్రంప్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసిన ఫెడరల్ జడ్జి



టీ మీడియా, జనవరి 24,వాషింగ్టన్ : జన్మత: పౌరసత్వాన్ని రద్దు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన ఆదేశాలను సియాటెల్ ఫెడరల్ జడ్జి జాన్ కోగెనోర్ తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించారు. వాషింగ్టన్ అటార్నీ జనరల్ నిక్ బ్రౌన్, మరో మూడు డెమోక్రటిక్ నేతృత్వంలోని రాష్ట్రాల చట్టపరమైన సవాలుపై జడ్జి స్పందించారు. 14 రోజుల పాటు పాలసీ అమలును నిలిపివేయడంతో పాటు తదుపరి చట్టపరమైన చర్యలకు అనుమతిస్తుంది.పత్రాలు లేని వలసదారులు, తాత్కాలిక వీసాదారులకు జన్మించిన పిల్లలకు వచ్చే జన్మత: పౌరసత్వాన్నిరద్దు చేస్తూ ట్రంప్ వివాదాస్పద ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజే ఈ చర్య తీసుకున్నారు. జన్మత: పౌరసత్వం కల్పించేందుకు సంబంధించి నూట యాభై ఏళ్ల క్రితం తీసుకువచ్చిన పద్నాలుగవ సవరణకు భిన్నంగా ఉన్న ట్రంప్ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఇప్పటికే 22 రాష్ట్రాలు కోర్టులో దావావేశాయి. తక్షణమే ఈ చర్యను రద్దు చేయాలని డిమాండ్ చేశాయి.

## రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను

**-విజయ సాయిరెడ్డి**



**టీ మీడియా, జనవరి 24,విజయవాడ :** రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని విజయ సాయిరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు. రాజ్యసభ సభ్యత్వానికి 25వ తేదీన రాజీనామా చేస్తున్నానట్లు పేర్కొన్నారు. " రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి రేపు 25వ తారీఖున రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయ పార్టీ లోను చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడంలేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తి గతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వై యస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్ గారికి, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మ గారికి సదా కృతజ్ఞుడిని. జగన్ గారికి మంచి జరగాలని కోరుకుంటున్నా. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్ గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ మరియు రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశా. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీ గారికి, హోం మంత్రి అమిత్ షా గారికి ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించా. చంద్రబాబు గారి కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్ గారితో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను." ని ఎక్స్ లో పేర్కొన్నారు.

## చీటింగ్ కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుని అరెస్టు !

**టీ మీడియా, జనవరి 24, జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జాడి మురళిని చీటింగ్ కేసులో శుక్రవారం సాయంత్రం జన్నారం పోలీసులు అరెస్ట్ చేశారు.మండలంలోని కలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మామిడి నర్సయ్యకు.. తన్విత ఆయుర్వేద స్కీమ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని జాడి మురళి మాయమాటలు చెప్పాడు. మురళి మాయమాటలు నమ్మి రూ.24 లక్షలు పంపించాడు మామిడి నర్సయ్య.తీరా అది మోసమని గ్రహించిన మామిడి నర్సయ్య గత నెల 14న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మామిడి నర్సయ్య ఫిర్యాదు మేరకు ఉపాధ్యాయుడు మురళిపై ఐపీసీ సెక్షన్ 420 కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుండేటి తెలిపారు. కేసు విచారణ అనంతరం సాయంత్రం మురళిని అరెస్టు చేసి లక్షెటిపేట కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

# కన్నీరు పెడుతున్న కృష్ణమ్మ

- స్నానాలు చేసేందుకు జంకుతున్న జనం
- ప్రక్షాళనను గాలికొదిలేసిన అధికారులు





**టీ మీడియా, జనవరి 23,విజయవాడ :**
కృష్ణా నదికి వెళ్లి అలా తీరం ఒడ్డున కూర్చొని, కృష్ణమ్మ సోయగాలను చూస్తూ చల్లని గాలులు ఆస్వాదిస్తే ఆ మజానే వేరు. బోటు షికారు చేస్తూ అలలపై తేలియాడితే స్వర్గంలో ఉన్నట్లు ఉంటుంది. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. కృష్ణా నది ఒడ్డున అలాంటి మధురానుభూతులు పొందాలనుకుంటే కచ్చితంగా చేదు అనుభవమే ఎదురవుతుంది. ఘాట్లలోకి దిగి పవిత్ర స్నానాలు చేద్దామంటే పుణ్యమేమోగానీ అనారోగ్యం తప్పదు! అసలు మనము నదికి వచ్చామా? లేక మురికికూపం వద్దకు వచ్చామా అనే సందేహం కలగక మానదు.డంపింగ్ యార్డులా మారిపోయిన తీరం: ఓ వైపు ఇబ్బడిముబ్బడిగా పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలు, మరోవైపు మురుగు నీటిలో ఉన్న పశువుల గుంపు. ఈ దృశ్యాలు చూస్తే ఏ మారుమూల పల్లెలో ఉన్న చెరువో అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఇది ఎంతో పవిత్రమైన కృష్ణా నదీ తీరం. పాలకుల నిర్లక్ష్యమో, అధికారుల అలసత్వమో కానీ కృష్ణా నది పరివాహక ప్రాంతం కాలుష్య కాసారంగా మారిపోయింది. స్వచ్ఛత, పరిశుభ్రత చర్యల ఊసే లేదు. పూలదండలు, గాజు పెంకులు, ప్రమిదలు, ఎక్కడలేని చెత్తంతా ఇక్కడే పేరుకుపోతోంది.స్నానాలు చేసేందుకు జంకుతున్న ప్రజలు: వ్యర్థాలతో తీరం డంపింగ్ యార్డులా మారిపోయింది. అటువైపు వెళ్తుంటే భరించలేని కంపు. పర్యాటకులు, సందర్శకులు వచ్చే విధంగా మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు అసలు పట్టించుకోవడమే లేదు. కృష్ణా నది ప్రక్షాళనను పూర్తిగా గాలికొదిలేశారు. భవానీ ఘాట్, పున్నమిఘాట్ పరివాహక ప్రాంతాలు కలుషితమవుతున్నాయి. నదిలో మూడు మునకలు వేద్దామంటే ఏ జబ్బు బారినపడతామోననే భయం. స్వచ్ఛమైన నదీ జలాలు కలుషితమవ్వడం కనీసం పరిశుభ్రతా చర్యలు లేకపోవడంతో ఇక్కడకు వచ్చేందుకు సందర్శకులు జంకుతున్నారు.ప్రకాశం బ్యారేజీ దిగువన పరిస్థితి మరింత దారుణం. రక్షణ గోడ తర్వాత యనమలకుదురు వద్ద కృష్ణా నది కనుచూపు మేర చెత్తాచెదారంతో నిండిపోయింది. తాగేసిన కొబ్బరిబొండాలు, భవన నిర్మాణ శిథిలాలు పడేస్తున్నారు. గుంతలు మురికికూపాలుగా మారి వాటిలోనే గేదెలు, పందులు సేదతీరుతున్నాయి.విజయవాడ సిటీని క్లీన్-గ్రీన్‌గా మారుస్తామని పదేపదే ప్రకటనలు ఇస్తున్నారే తప్ప నగరం ఆనుకుని ప్రవహించే కృష్ణా నది విషయంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో స్వచ్ఛ విజయవాడ సంకల్పానికి తూట్లు పడుతోంది. అధికారులు స్పందించి కృష్ణా నది సంరక్షణకు చర్యలు చేపట్టాలని బెజవాడ ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన అందరికీ ఇందిరా జలప్రభ లబ్ధి

- గ్రామసభలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**టీ మీడియా, జనవరి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు సాగునీరు అందించే ఖాన్ చెరువు కాలువను త్వరలోనే పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కాలువ ఏర్పాటుకు కావలసిన అటవీశాఖ అనుమతులు వచ్చాయని త్వరలోనే కాలువ పనులు పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.తండాలోని పోడు భూముల సమస్య పరిష్కరించి పోడు భూములు అందని లబ్ధిదారులకు పోడు భూముల అందేలా చర్యలు చేపడతామన్నారు. ఇందిరా జలప్రభ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చూస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందించాలనే ఆలోచనతో గ్రామ గ్రామాన ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి ప్రజల నుంచి నేరుగా దరఖాస్తుల స్వీకరిస్తున్నామని ఆయన సూచించారు. రేషన్ కార్డులు, భూమి లేని నిరుపేదలకు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా కు సంబంధించి అధికారులు స్వీకరించే ఈ దరఖాస్తులకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులేనని ఎవరు నిరాశ చెందరాదని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విన్నవించిన సమస్యలన్నింటినీ పరిష్కరించి పెద్దగూడెం తండా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వాల్య నాయక్, ధర్మ నాయక్, అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ బాలికల దినోత్సవం

- పాల్గొన్నసీనియర్ సివిల్ న్యాయమూర్తి

**టీ మీడియా, జనవరి 23, అమరచింత:**
అమరచింత మండల కేంద్రంలో జై సాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో బాలికల సమగ్ర అభివృద్ధి తోనే దేశ పురోభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి రజని అన్నారు శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలురతోపాటు బాలికలను సమానంగా చూస్తూ అవకాశాలు కల్పిస్తే బాలికలు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని వివరించారు బాలికలు అన్ని రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చేయూత నివ్వాలని సూచించారు.

ఈ సదస్సులో మండల విద్యాధికారి భాస్కరరావు ప్రధానోపాధ్యాయులు కళావతమ్మ కరుణాకర్ పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్ రాజేంద్ర కుమార్ కలంపాష భవిత నిర్వాకురాలు స్వప్న ఉపాధ్యాయులు లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టుకు నూతన జడ్జిలు
## ప్రమాణస్వీకారం చేయించిన సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్



**టీ మీడియా, జనవరి 23,విజయవాడ :**
రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ వారిచే ప్రమాణం చేయించారు. హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఇద్దరు అదనపు న్యాయమూర్తుల ప్రమాణంతో జడ్జిల సంఖ్య 30కి చేరింది. జస్టిస్ హరిహరనాథ శర్మ స్వస్థలం కర్నూలు జిల్లా. ఉస్మానియా కళాశాలలో బీఎస్సీ పూర్తి చేశారు. నెల్లూరు వీఆర్ లా కాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించారు. 1994లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయ్యారు. కర్నూలు జిల్లా కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించిన ఆయన సీనియర్ న్యాయవాది రామకృష్ణారావు వద్ద వృత్తి మెళకువలు నేర్చుకున్నారు. 1998లో సొంతంగా ప్రాక్టీసు మొదలుపెట్టారు. 2007 అక్టోబరులో జిల్లా జడ్జిగా నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివిధ హోదాల్లో సేవలు అందించారు. 2017-18 మధ్య అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జిగా 2020 - 22లో విశాఖ పీడీజేగా పనిచేశారు. 2022లో హైకోర్టు రిజిస్ట్రార్‌గా 2023లో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు స్వస్థలం ప్రకాశం జిల్లా. నెల్లూరు వీఆర్ లా కాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించారు. క్రిమినల్ లా, కంపెనీ లాలో బంగారు పతకాలు పొందారు. 2000వ సంవత్సరంలో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కావలిలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 2014లో జ్యుడీషియల్ సర్వీసులోకి వచ్చారు. మొదట ఏలూరు జిల్లా అదనపు జిల్లా జడ్జిగా పోస్టింగ్ తీసుకున్నారు. తర్వాత రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పీడీజేగా పనిచేస్తూ 2021 సెప్టెంబరు 2న హైకోర్టు రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారు. 2022 అక్టోబరు 22న రిజిస్ట్రార్ జనరల్‌గా నియమితులయ్యారు.

## గందరగోళంలో గ్రామసభలు

**టీ మీడియా, జనవరి 23, ఆత్మకూర్ :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ 9వ వార్డులో అమరచింత మండలం ఐదో వార్డులో ఇందిరమ్మ ఇండ్లను అనర్హులను ఎంపిక చేసినందుకు గ్రామసభలో ఆందోళన చేసిన ప్రజలు. అప్లికేషన్లు సర్వేల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారని, ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యాయని దరఖాస్తులు అంటూ కాలం వెళ్లదీస్తున్నారని, మళ్లీ ఎందుకు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సభలలో కాంగ్రెస్కు కార్యకర్తలు పార్టీ కోసం ఎంతో శ్రమించామని తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

**- 8 మంది దుర్మరణం**



**టీ మీడియా, జనవరి 23,హైదరాబాద్ :** మహారాష్ట్ర బండారా జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటన జరిగింది. ఈ పేలుడు ఘటనలో 8 మంది దుర్మరణం చెందగా..ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ పేలుడు ఘటన చోటు చేసుకుంది. ప్రాథమిక సమాచారం మేరకు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోని ఆర్కే బ్రాంచ్ సెక్షన్‌లో ఈ భారీ పేలుడు ఘటనతో పై కప్పు కూలిపోయింది. దీంతో 12 మంది లోపల చిక్కుకుపోయారు. వీరిలో ఇద్దరిని కాపాడగా.. మిగిలిన 10 మంది కోసం రిస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భారీ సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు ఘటనా స్థలి వద్దకు చేరుకున్నాయి.జిల్లా అధికార యంత్రాంగం సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది. అటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ దళం సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటోంది. పేలుడుకు కారణాలు తెలియడం లేదు. దీనిపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ఉండవల్లి చేరుకున్న సిఎం చంద్రబాబు



**టీ మీడియా, జనవరి 23,అమరావతి బ్యూరో :** వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రానికి చేరుకున్నారు. ఉదయం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు పలువురు రాష్ట్ర మంత్రులు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి నేరుగా ఉండవల్లి చేరుకున్నారు. ఉండవల్లి నివాసం వద్ద పలువురు మంత్రులు స్వాగతం పలికారు. మూడురోజులపాటు జరిగిన దావోస్ చర్చలు ఫలప్రదం అయ్యాయని, త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 15 ప్రధాన అంతర్జాతీయ సంస్థలతో జరిపిన చర్చలు విజయంతమైనట్లు మంత్రులతో అన్నట్లు తెలిసింది. దావోస్‌లో ఒప్పందాలు జరిగాయా, లేక రాష్ట్రానికి వచ్చి ఒప్పందం చేసుకోవడానికి అంగీకారం కుదిరిందా అనేది సిఎం వెల్లడించాల్సి ఉంది. సిఎంతో మంత్రులు నారా లోకేష్, పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్ కూడా ఈ పర్యటనలో పాల్గన్నారు. లోకేష్ ఒకరోజు ఆలస్యంగా రానున్నారు. దావోస్‌లో చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన అక్కడే ఉండిపోయారు.

## వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్
# టీమిండియాకు నో ప్లేస్



**టీ మీడియా, జనవరి 24,క్రీడలు :** 2024 మెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్‌ను ఐసీసీ శుక్రారం ప్రకటించింది. అయితే దీనిలో టీమిండియాకు చోటు దక్కలేదు.. 2024లో టీమిండియా కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడింది. వీటిలో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. శ్రీలంకతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 0-2 తేడాతో కోల్పోయింది. ఓ మ్యాచ్ టైగా ముగిసింది. దీంతో 2024 మెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ లో చోటు దక్కలేదు. ఈ ఐసీసీ జట్టులో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌కు కూడా ప్రాతినిథ్యం లభించలేదు.

చోటు దక్కినవారు వీరే

2024 మెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్ లో నలుగురు శ్రీలంక ప్లేయర్లు.. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ల నుంచి చెరొక ముగ్గురు.. వెస్టిండీస్‌కు చెందిన ఓ ఆటగాడు చోటు దక్కించుకున్నారు. ఈ జట్టుకు సారథిగా లంక కెప్టెన్ చరిత్ అసలంక ఎంపికయ్యారు. గతేడాది ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గానూ రాణించినందుకు ఐసీసీ అసలంకను కెప్టెన్‌గా ఎంపిక చేసి ప్రకటించింది.అసలంక గతేడాది 16 వన్డేల్లో 50.2 సగటున 605 పరుగులు చేశారు. ఇందులో సెంచరీ, 4 అర్ధ సెంచరీలు ఉన్నాయి. శ్రీలంక గతేడాది 18 వన్డేలు ఆడి 12 మ్యాచ్‌ల్లో నెగ్గింది. ఏ జట్టూ గతేడాది ఇన్ని వన్డేలు ఆడలేదు. పాక్ గతేడాది 9 వన్డేలు ఆడి ఏడింట విజయాలు సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ గతేడాది 14 వన్డేల్లో 8 మ్యాచ్‌ల్లో నెగ్గింది. ఐసీసీ వన్డే జట్టులో ఏకైక నాన్ ఏషియన్ వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్. 2023లో వన్డే అరంగేట్రం చేసిన రూథర్‌ఫోర్డ్ గతేడాది 9 మ్యాచ్‌లు ఆడి 106.2 సగటున 425 పరుగులు చేశారు. ఈ ప్రదర్శన కారణంగా రూథర్‌ఫోర్డ్‌కు ఐసీసీ జట్టులో చోటు దక్కింది.

**రెండోసారి**

ఐసీసీ వన్డే జట్లను ప్రకటించడం మొదలుపెట్టినప్పటి నుంచి (2004) భారత్‌కు ప్రాతినిథ్యం లభించకపోవడం ఇది రెండో సారి. 2021లో కూడా ఐసీసీ మెన్స్ వన్డే టీమ్‌లో భారత ఆటగాళ్లకు చోటు లభించలేదు.

**2023లో జట్టు నిండా భారతీయులే..!**

2023 ఐసీసీ మెన్స్ వన్డే టీమ్ ఆఫ్ ద ఇయర్‌లో ఏకంగా ఆరుగురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకున్నారు. టీమిండియా నుంచి రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ ఐసీసీ జట్టుకు ఎంపికయ్యారు.

